# Prime Minister's participation in the Second Global COVID Virtual Summit (May 12, 2022)

May 11, 2022

---

# రెండవ ప్రపంచ కోవిడ్ వర్చువల్ సదస్సులో ప్రధాన మంత్రి భాగస్వామ్యం (మే 12, 2022)

మే 11, 2022

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యూఎస్ఏ) అధ్యక్షుడు జోసెఫ్ ఆర్. బైడెన్ జూనియర్ ఆహ్వానం మేరకు 2022 మే 12న రెండవ ప్రపంచ కోవిడ్ వర్చువల్ సదస్సులో పాల్గొంటారు. కోవిడ్ మహమ్మారి యొక్క నిరంతర సవాళ్లను పరిష్కరించడానికి కొత్త చర్యలను ప్రోత్సహించేందుకు అలాగే పటిష్టమైన ప్రపంచ ఆరోగ్య భద్రత వ్యవస్థను రూపొందించేందుకు ఈ సదస్సు ఉద్దేశించబడింది.

ప్రధాన మంత్రి ఈ సదస్సు ప్రారంభ సెషన్లో 'మహమ్మారి కారణంగా నెలకొన్న బలహీనతలను నివారించడం మరియు సంసిద్ధతకు ప్రాధాన్యం ఇవ్వడం' అనే థీమ్పై తన ప్రసంగాన్ని అందిస్తారు. ఈ సెషన్ మే 12న 18.30 గంటల నుండి 19.45 గంటల వరకు ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది.

సదస్సులో పాల్గొంటున్న ఇతర భాగస్వాముల్లో ఈ కార్యక్రమం సహ నిర్వాహకులైన కారికామ్ (CARICOM) అధ్యక్ష హోదాలో బెలిజ్ దేశ/ప్రభుత్వాధినేతలు, ఆఫ్రికన్ యూనియన్ అధ్యక్ష హోదాలో సెనెగల్, జీ20 అధ్యక్ష హోదాలో ఇండోనేషియా, జీ7 అధ్యక్ష హోదాలో జర్మనీ ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్. ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ మరియు ఇతర ప్రముఖులు కూడా ఇందులో పాల్గొంటారు.

2021 సెప్టెంబర్ 22న అధక్షుడు బైడెన్ నిర్వహించిన మొట్టమొదటి ప్రపంచ కోవిడ్ సదస్సులో కూడా ప్రధాని పాల్గొన్నారు.

సురక్షితమైన మరియు తక్కువ ధరల్లో వ్యాక్సిన్లు, ఔషధాలను సరఫరా చేయడం, పరీక్షలు మరియు చికిత్సకు దేశీయంగా తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతికతల అభివృద్ధి, జన్యుపరమైన నిఘా, మరియు ఆరోగ్య సంరక్షణ

సిబ్బందికి సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా మహమ్మారిపై పోరాటంలో ప్రస్తుతం ప్రపంచం చేస్తున్న ప్రయత్నాల్లో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)

కేంద్రంగా ప్రపంచ ఆరోగ్య భద్రత వ్యవస్థను బలోపేతం చేయడం అలాగే సంస్కరించే లక్ష్యంతో బహుళపక్ష వేదికల్లో భారత్ కూడా చురుగ్గా వ్యవహరిస్తోంది.

**న్యూఢిల్లీ**
**మే 11, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.